క్లుప్తంగా

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు : కలెక్టర్



సీపీఆర్ చేస్తూ అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి: అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసిటేషన్) చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గుండె కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడం, రక్త ప్రసరణ ఆగిపోయిన సందర్భాల్లో సీపీఆర్ చేస్తే బాధిత వ్యక్తులు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ఏటా 10 శాతం వరకు కార్డియాక్ అరెస్టు వల్లనే మరణాలు సంభవిస్తున్నట్లు చెప్పారు. సీపీఆర్ చేసే విధానంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మనోహర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిశోభ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోధ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వీణ, రామకృష్ణ, సుమన్‌కళ్యాణ్, కాటంరాజు, హేమంత్‌రావు, డెమో అంజయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఉపాధ్యాయుల ఎంపిక

భువనగిరి: లీడ్ ఇండియా, డాక్టర్ అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు జిల్లా నుంచి 8 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు లీడ్ ఇండియా ఫౌండేషన్, ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాలకూర్ల వెంకటేశం, దాసరి శ్రీరాములు తె లిపారు. సోమవారం భువనగిరిలో వారు విలేకరులతో మాట్లాడారు. అవార్డుకు ఎంపికైన వారికి ఈ నెల 15న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గవర్నర్ చేతుల మీదగా అవార్డులు అందిస్తామన్నారు. సమావేశంలో ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షుడు మధు, సోమిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, రంగరావు పాల్గొన్నారు.

అవార్డుకు ఎంపికైన వారు

మారెపల్లి మల్లారెడ్డి(మల్లికార్జున హైస్కూల్-చౌటుప్పల్), తుంగతుర్తి శేషగిరిరావు(దేదీప్య హైస్కూల్- భువనగిరి), తిరుగుడు మల్లికార్జున్(వివేకానంద స్కూల్- రామన్నపేట), రవీందర్‌రెడ్డి(మోత్కూర్), మిట్టపల్లి విజయ్‌కుమార్(ఆలేరు), మల్లం వెంకటేశం (వలిగొండ), తోటకూరి యాదయ్య(శ్రీసాయి ప్రశాంత్ విద్యానికేతన్, భువనగిరి), వెల్దుర్తి భాగ్యలక్ష్మి(యాదగిరిగుట్ట).

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆలేరు విద్యార్థి

ఆలేరు: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి నీరటి రాకేశ్ ఎంపికయ్యాడు. ఈ నెల 11న భువనగిరిలో జరిగిన అండర్-19 ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున పాల్గొన్న రాకేశ్ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు తెలిపారు. రాకేశ్‌ను సోమవారం ప్రిన్సిపాల్‌తో పాటు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌రావు, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

మహిళలపైకి దూసుకెళ్లిన కారు

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో రోడ్డుపక్కన ఉన్న మహిళలపైకి కారు దూసుకెళ్లింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన రంగాపురం రాములు అంత్యక్రియలకు పాల్గొన్న మహిళలు గ్రామంలోని రోడ్డు ప్రక్కన ఉన్న నల్లావద్ద కాళ్లు, చేతులు కడుక్కుంటున్నారు. అదే సమయంలో సాంట్రో కారు వారిపైకి దూసుకెళ్లింది. దీంతో రామారం శమంత, యాట లక్ష్మికి తీవ్రంగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బుగ్గ శ్రీశైలం తెలిపారు.

ఇద్దరిపై కేసు

చౌటుప్పల్ : ఎద్దును చంపిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం లక్కారం గ్రామానికి చెందిన గోపనబోయిన నరేశ్ పొలం సమీపంలో అదే గ్రా మానికి చెందిన ఎస్‌కే.జహంగీర్, ఎస్.లింగోటానికి చెందిన ఎండీ.మదారి ఎద్దును చంపి ముక్కలు చేశారు. ఈ విషయాన్ని గమనించిన నరేశ్ పోలీసులకు సమాచారం అందించాడు. నరేశ్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజయ్ భార్గవ్ తెలిపారు.

యువకుడు అదృశ్యం

చౌటుప్పల్ : పట్టణంలో బంగారిగడ్డ కాలనీకి చెందిన రేణిగుంట్ల ప్రవీణ్(35) ఆదివారం తండ్రితో గొడవపడి అదృశ్యమయ్యాడు. రేణిగుంట్ల ప్రవీణ్ చదువు పూర్తి చేసుకొని ఇంట్లోనే ఖాళీగా ఉంటున్నాడు. ఏదైనా పని చేయాలంటూ తండ్రి మందలించాడు. ఈ విషయమై తండ్రీ కొడుకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఆదివారం సాయంత్రం బస్టాండ్‌కు వెళ్లివస్తానని చెప్పి ఇంట్లోంచి బయల్దేరిన ప్రవీణ్ రాత్రి వరకు కూడా తిరిగి రాలేదు. దాంతో సోమవారం ప్రవీణ్ తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

భారీ వర్షం.. రైతన్న ఆగమాగం

- జిల్లా వ్యాప్తంగా దంచికొట్టిన వాన
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- దెబ్బతిన్న పత్తి, వరి పంటలు
- ఆందోళనలో అన్నదాతలు



మోత్కూరు: వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు



రామన్నపేట: వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం



వలిగొండలో వర్షానికి నీటిలో కొట్టుకుపోయిన ధాన్యం



అడ్డగూడూరు : ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యం



రామన్నపేట : వ్యవసాయ మార్కెట్‌లో కొట్టుకుపోయిన ధాన్యం

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా సోమవారం తెల్లవారుజామున వర్షం దంచి కొట్టింది. దీంతో మండలంలోని శివారెడ్డిగూడెం, ఇంద్రియాల, వంకమామిడి, రేవనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. గౌస్‌కొండలో నోముల సుభాష్, శ్రీనివాస్‌రెడ్డిలకు చెందిన రెండు ఎకరాలు వరిచేను నేలకొరిగింది. వంకమామిడిలో బొడిగె నర్సింహ ఇంట్లోకి వరద నీరు చేరింది. వంకమామిడి గ్రామశివారులో ప్రధాన రహదారిపై వర్షపునీరు చేరడంతో ఈ మార్గంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శివారెడ్డిగూడెం, ఇంద్రియాల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డిలు సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

మోత్కూరు : మండలంలో సోమవారం సోమవారం ఉదయం కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయ్యాయి. సింగిల్‌విండో ఆధ్వర్యంలో మోత్కూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టుక పోయింది. సుమారు 200ల పైచిలుకు బస్తాల ధాన్యం కొట్టుక పోయినట్లు రైతులు వాపోయారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల ప్రాంగణంతో వర్షపు నీటితో నిండిపోయింది. మోకాళ్ల లోతు నిలిచిన నీటి నుంచే విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లారు. వర్షం కురిసిన ప్రతిసారి ఇదే పరిస్థితి ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

రామన్నపేట : మండలంలో సోమవారం ఉదయం 6.02 సెం.మీ వర్షం కురిసింది. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిపోయింది. వరదకు ధాన్యం కొట్టుకుపోయింది. పగలంతా ఆకాశం మేఘావృతమై కక్కిరేణి గ్రామంలో రైతులకు చెందిన ధాన్యం వరదలో కొట్టుకు పోయింది. దుబ్బాక, పల్లివాడ, మునిపంపుల, శోభనాద్రిపురం గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. పత్తిచేలలో అడుగు లోతు నీరు చేరింది. కోతకు వచ్చిన వరిచేలు నేలవాలాయి. పల్లివాడ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యంను ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆర్డీఓ శేఖర్ రెడ్డి పరిశీలించారు. తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండల వ్యాప్తంగా సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. ఆలేరు మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు కల్పించలేదని పలువురు రైతులు వాపోతున్నారు.

అడ్డగూడూరు : మండలంలో సోమవారం ఉదయం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలో పలుగ్రామాల్లో చేతికి వచ్చిన వరి, పత్తి పంట తడిసింది. మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసింది. పలువురు రైతులకు చెందిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. భారీ వర్షానికి కంచనపల్లి చెరువు నిండి అలుగుపోస్తోంది.

వలిగొండ: మండలవ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన సుమారు 1500 బస్తాల ధాన్యం కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. మల్లెపెల్లికి చెందిన పల్లీల సహదేవకు చెందిన ఇల్లు కూలింది. నర్సాపురంలో పంట పొలాలు నీటిలో ము నిగాయి. గ్రామ సమీపంలో రోడ్డు పనుల కోసం వచ్చిన కూలీలు ఏర్పాటుచేసుకున్న గుడిసెలలోకి నీరు రావడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని పత్తి చేన్లలో వర్షపు నీరు చేరింది. కూరెళ్ల గ్రామంలో పలు ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. రెవెన్యూ అధికారి దాసరి వీరన్న, మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ ఆ ఇళ్లను పరిశీలించారు. లింగరాజుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం కొట్టుకుపోయింది. కూరెళ్ల-రాఘవాపురం మధ్య మూసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇరుగ్రామాల మధ్య రాక పోకలు నిలిచిపోయాయి.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పెద్దకొండూర్ గ్రామంలో సోమవారం కురిసిన వర్షానికి ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఎంపీఓ అంజిరెడ్డి గ్రామాన్ని పరిశీలించి జేసీబీతో వర్షపు నీరు వెళ్లేలా కాలువ తీయించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తడిసింది.

గుండాల : మండలంలో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో చేతికొచ్చిన వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. గుండాల బండ మీద రైతులు పోసిన వరి ధాన్యం తడిసి పోయింది. పెద్దపడిశాల గ్రామానికి చెందిన తోట సత్తమ్మ ఇల్లు కూలిపోయింది.



గుండాల : పెద్దపడిశాలలో కూలిన ఇల్లు



ఆత్మకూరు(ఎం) : రహీంఖాన్‌పేటలో పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు



చౌటుప్పల్ రూరల్ : పెద్దకొండూర్‌లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు



భూదాన్‌పోచంపల్లి : వంకమామిడి శివారులో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

కొండగడప వరద కాల్వపై ఆక్రమణల కూల్చివేత



జేసీబీతో వరద కాల్వపై అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో వరద కాల్వపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను సోమవారం మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. 33 ఫీట్ల మేర ఉన్న వరద కాల్వను కొంత మంది ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. తెల్లవారు జామున కురిసిన భారీ వర్షంతో కాల్వలో వరద పోటెత్తింది. కాల్వపై చేపట్టిన నిర్మాణాలతో దాని నిడివి తగ్గి వరద నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఫలితంగా వీధుల్లోకి, పలు ఇండ్లలోకి వరద నీరు చేరింది. మోత్కూరు నుంచి పాటిమట్లకు వెళుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సతీశ్‌కుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో గ్రామానికి వెళ్లి పరిశీలించారు. జేసీబీతో కాల్వ వెంట ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. అయితే కాల్వను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారు మున్సిపల్ సిబ్బంది, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయినా సిబ్బంది కాల్వ వెంట కొంత మేర తొలగించడంతో వరద నీటి సమస్య తీరింది. స్థానికుల ఫిర్యాదు మేరకు ఆక్రమణలను తొలగించాలని అధికారులు మూడు నెలల క్రితమే నోటీసు లు జారీ చేశారు. వాటిని తొలగించక పోవడంతోనే ప్రస్తుతం తమ ఇళ్లు మునిగిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను రెండు రోజుల్లోగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.

భజన మండలి వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి భజన మండలి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భజనమండలి అధ్యక్షుడు కొంగరి బాల్‌నర్సింహ, కూరపాటి వెంకటేశం, చెరిపల్లి భాస్కర్, గుండు బాల్‌నర్సింహ, సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే



వలిగొండ: మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో, నాగారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులు ఆందోళన చెందొద్దని తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు టార్పాలిన్లు సరఫరా చేయాలని సూచించారు.అనంతరం మల్లెపల్లిలో వర్షానికి ఇల్లు కూలిన పల్లెల సహదేవ్‌ను పరామర్శించి రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలోబీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, సత్తిరెడ్డి, నూతి రమేష్, శ్రీనివాస్, పలుసం సతీష్, స్వామి, జంగారెడ్డి, సతిరెడ్డి, ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో ప్రధా న రహదారి వెంట ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నా రు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించి జగదేవ్ పూర్ రోడ్డు విస్తరణ, పట్టణ ప్రధాన రహదారి వెంట నూతన విద్యుత్ టవర్స్ పనులు, ఫుట్ పాత్ టైల్స్ తదితర పనులపై చర్చించారు. రూ.13.60 కోట్లతో టెండర్ పూర్తయిన పనులన్నీ త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేజ్ చిస్తీ, మున్సిపల్ కమిషనర్ రామలింగం, డీఈఈ కొండల్ రావు, విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు : ఎమ్మెల్యే వీరేశం



రామన్నపేట : పల్లివాడలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడొద్దనిఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాల్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తూకం వేసే వరకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, సివిల్ సప్లయ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మార్కెట్ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, పీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, గాదె శోభారాణి, కడారి సత్తయ్య, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, సాల్వేరు లింగం, ఎండీ జమీరొద్దిన్, రామచందర్‌రావు, మల్లేశం, కొమ్ము శేఖర్, రచ్చ రమేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

యాదగిరిగుట్ట రూరల్ : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని సైదాపురం గ్రామంలో సైబర్ మోసాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ యాదయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

రాజాపేట : నేరాల నియంత్రణకు సీసీ కెమరాలు ఎంతో దోహదం చేస్తాయని యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ గౌడ్ అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనీల్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

మోటకొండూర్ : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్షన్ ఏయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలికా హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరక్ష భవన్ జిల్లా కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి బాలికల తనకు వర్తించే ప్రభుత్వం పాలసీలు, చట్టాల్లో కల్పిస్తున్న హక్కులపై తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు. లింగ సమానత్వం విషయంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్షన్ ఏయిడ్ కమ్యూనిటీ ట్రైనర్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురపంగ శివలింగం, ప్రిన్సిపాల్ తెగుళ్ల జ్యోతి, బాలరక్ష భవన్ ప్రతినిధులు దశరథ, ప్రతిభ, కవిత, చంద్రకళ, శోభారాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేలు

మోత్కూరు : కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో, ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు, పోచం జగన్, ఎండీ.సమీర్, బొడిగె నర్సింహ, గూడెపు కుమార్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ బాలాజీ, కమిషనర్ సతీష్‌కుమార్, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి.రామనర్సయ్య, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, సింగిల్‌విండో సీఈఓ వరలక్ష్మి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, రాచకొండ బాలరాజు గౌడ్, ఐకేపీ ఏపీఎం కె.వక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ నాగిరెడ్డి, మార్కె ట్ చైర్మన్ నూనెముంతల విమల , లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, ఏపీఎం కళావతి, వీఓఏ దాసరి వీరలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, చిరంజీవి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ గవాయ్‌పై దాడి చేయడం దారుణం



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

భువనగిరిటౌన్ : జస్టిస్ గవాయ్‌పై దాడి చేయడమంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పునరావృతం కాకుండా చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మహేందర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య, బోయ లింగస్వామి, మైలారం జంగయ్య, కందుల నరసింహ, బండారి శివశంకర్, కోళ్ల జహంగీర్, కందుల నరసింహ, రామస్వామి, బుర్ర నరసింహ, కిష్టయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

మోత్కూరు : ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిష్టులేనని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో సోమవారం సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ప్రభాకర్, కురుమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, మెతుకు అంజయ్య, రమేష్, పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

భువనగిరిటౌన్ : ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని పాతగుట్ట రోడ్డు బాధిత సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా బబ్బూరి శ్రీధర్, బత్తిని రామకృష్ణ, బత్తిని కృష్ణగౌడ్, అధ్యక్షుడిగా కోకల రవీందర్, ఉపాధ్యక్షుడిగా కామిలెకార్ నర్సింగ్, కంసాని స్వామి, ప్రధాన కార్యదర్శిగా బడుగు మల్లేష్, కార్యదర్శులుగా గడ్డమీది కృష్ణ, గుండ్లపల్లి నర్సింహ, కోశాధికారిగా ఉప్పుగళ్ల నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా సంద్ర దేవేందర్, అశోక్, నందగిరి, తోమ్మెటి బాలరాజు, సంజీవ, శ్రీనివాసచారి, మురళి, కంసాని లక్ష్మీ, కంసాని కిరణ్ పాల్గొన్నారు.

మహా సభలు జయప్రదం చేయాలి

తుర్కపల్లి : రామన్నపేట మండల కేంద్రంలో నవంబర్ 7,8తేదీల్లో నిర్వహించనున్న సీఐటీయు జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సభ్యుడు వెంకటేశం, జహంగీర్, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, మాతయ్య, కృష్ణ, కనకయ్య, గోల్యానాయక్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ఆత్మకూరు(ఎం): తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సోమవారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పలువురు నాయకులతో కలిసి ఆయన సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నాయకులు మరిపెల్లి మల్లయ్య, బండ వీరయ్య, కూరెళ్ల భిక్షం, మారబోయిన ఎల్లయ్య, మారుపాక లక్ష్మి ఉన్నారు.

ఓపీ టోకెన్ కోసం బారులు



ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ కౌంటర్ వద్ద బారులు దీరిన రోగులు

భువనగిరి : జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి సోమవారం రోగుల తాకిడి పెరిగింది. ఓపీ విభాగంలో పేరు నమోదు చేసుకొని టోకెన్ తీసుకునేందుకు బారులు దీరారు. రోగులను నియంత్రించేందుకు సిబ్బంది లేకపోవడంతో ఓపీ నుంచి ఇతర విభాగాలకు వెళ్లే దారిలో రోగులు నిలబడడంతో వైద్యులు, ఇతర రోగులు ఇబ్బందులు పడ్డారు.


ఎల్ఓసీ అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన పానుగంటి బాలగంగాధర్‌కు ఎమ్మెల్యే బీర్ల ఐ లయ్య సహకారంతో మంజూరైన రూ. 5లక్షల ఎల్ఓసీని సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, గుండెగాని అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



ప్రథమ స్థానంలో నిలిచిన ఆలేరు బాలికల జట్టు



ప్రథమ స్థానంలో నిలిచిన పోచంపల్లి బాలుర జట్టు

భువనగిరి: పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో సోమవారం ఉదయం డీఈఓ సత్యనారాయణ ప్రారంభించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 వాలీబాల్ పోటీలు సాయంత్రం ముగిశాయి. జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 వాలీబాల్ పోటీల విజేతలుగా పోచంపల్లి, ఆలేరు జట్లు నిలిచాయి.జిల్లాలోని 17 మండలాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. బాలురు విభాగంలో పోచంపల్లి క్రీడాకారులు ప్ర థమ, తుర్కపల్లి క్రీడాకారులు ద్వితీయ బహుమతి సా ధించారు. బాలికల విభాగంలో ఆలేరు ప్రథమ, అడ్డగూడూరు క్రీడాకారుల ద్వితీయ స్థానంలో నిలిచారు. సాయంత్రం విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ జిల్లా కా ర్యదర్శి దశరథరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు మంగళవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు నాతి కృష్ణమూర్తి, స్వామి, చండీప్రసాద్, మల్లేశం, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు అడ్డగూడూరు విద్యార్థినులు

అడ్డగూడూరు : ఉమ్మడి జిల్లాస్థాయికి వాలీబా ల్ పోటీలకు అడ్డగూడూరు విద్యార్థినులు ఎంపికైనట్లు పీడీ దూదిగాని నరేశ్ తెలిపారు. భువనగిరిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షిల్ స్కూల్లో సోమవారం నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలికల వాలీబాల్ పోటీల్లో అడ్డగూడూరు జట్టు రెండోస్థానంలో నిలిచిది. ఈ పోటీలో అత్యుత్తమ ఆటతీరు కనబర్చిన అడ్డగూడురు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎండీ అమీనా, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన శ్రావణి ఎంపికైనట్లు పీడీ తెలిపారు. విద్యార్థినులను డీఈఓ సత్యనారాయణ, పీఈటీలు శ్వేత, అశ్విని, ఉపాధ్యాయులు అభినందించారు.